18 ఏండ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలి

- బీసీ సంక్షేమశాఖ కమిషనర్ బాలమాయాదేవి

సమావేశంలో మాట్లాడుతున్న బాలమాయా దేవి

నల్లగొండ, జనవరి 6: ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా సోమవారంతో తుది ఓటరు జాబితా పూర్తి అయినప్పటికీ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయాదేవి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో సంబంధితశాఖ అధికారులతో కలిసి ఓటరు జాబితా విడుదల చేసిన తర్వాత ఆమె మాట్లాడారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం అన్ని పోలింగ్ కేంద్రాలు, తాసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాల్లో ఓటరు జాబితా ప్రదర్శించాలని సూచించారు. అంతకు ముందు బాలమాయాదేవికి కలెక్టర్ ఇలా త్రిపాఠి స్వాగతం పలికి బొకేను అందించారు. సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్‌తో పాటు ఆర్డీఓలు పాల్గొన్నారు.

మెనూ అమలు చేయాలని వినతి

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూ అమలు చేసేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్‌గౌడ్ బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయాదేవికి వినతిపత్రం అందించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్

కేంద్రాన్ని పరిశీలిస్తున్న అనిత రామచంద్రన్

మిర్యాలగూడ/మిర్యాలగూడ రూరల్, జనవరి 6: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ ఆదేశించారు. సోమవారం పట్టణంలోని విద్యానగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో 35వేల అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, పీడీ కృష్ణవేణి, సీడీపీఓ మమత, తాసీల్దార్ హరిబాబు, రామకృష్ణ ఉన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- న్యాయసేవా సమితి జడ్జి దీప్తి

సదస్సులో మాట్లాడుతున్న జడ్జి దీప్తి

నల్లగొండ, జనవరి 6: మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని న్యాయసేవా సమితి జడ్జి దీప్తి సూచించారు. జిల్లా న్యాయసేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మున్సిపాలిటీలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి పేదరికాన్ని నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. బాల్యవివాహాలు చేసిన పురోహితులపైన కూడా కేసు నమోదవుతుందన్నారు. ఇండస్ట్రియల్ జీఎం కోటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మెప్మా డీఎం శివాజీ పాల్గొన్నారు.

ఫిర్యాదులపై సమగ్రంగా విచారణ చేపట్టాలి : ఎస్‌పీ

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

నల్లగొండ సిటీ, జనవరి 6: పోలీస్ గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి వెంటనే నివేదిక ఇవ్వాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్‌లో ఆయన పాల్గొని పలువురి నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు పోలీస్‌శాఖను మరింత చేరువ చేయడంమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చెప్పారు. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.

సీసీ కెమెరాలతో ప్రజలకు భద్రత : ఏఎస్పీ మౌనిక

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఏఎస్పీ

గుర్రంపోడ్, జనవరి 6: సీసీ కెమెరాలతో ప్రజలకు భద్రత ఏర్పడుతుందని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు. సోమవారం మండల కేంద్రంలో దాతలు, పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూ.1.5 లక్షలతో ఏర్పాటు చేసిన 11 సీసీ కెమెరాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఈ నెల 3న మండలంలోని జూనూతుల గ్రామానికి చెందిన మారపాక సుధాకర్‌ను బ్రాహ్మణగూడేనికి చెందిన కొందరు గాయపర్చగా ఈ కేసు విషయమై ఏఎస్పీ విచారణ నిర్వహించారు. ఆమె వెంట సీఐ ధనుంజయగౌడ్, ఎస్ఐ పసుపులేటి మధు పాల్గొన్నారు.

విజయవిహార్‌లో కొనసాగుతున్న ఆదివాసీ శిక్షణ తరగతులు

మాట్లాడుతున్న శివాజీరావుయోగి

నందికొండ, జనవరి 6 : నాగార్జునసాగర్ హిల్‌కాలనీ విజయవిహార్‌లో వారం రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి ఆదివాసీ సంఘాల శిక్షణ తరగతులు సోమవారం రెండో రోజు కొనసాగినాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలోని 15 రాష్ట్రాల ప్రతినిధులతో శిక్షణ సమావేశాలు చేపట్టినట్లు చెప్పారు. శిక్షణ తరగతులలో ప్రొఫెసర్ కోదండరామ్, ఏఐసీసీ ట్రైనింగ్ ఇన్‌చార్జి సచ్చిన్‌రావు, మాజీ ఎంపీ రంగనాయక్ నటరాజన్, ల్యాండ్ కమిషనర్ సునిల్‌జీ, జాతీయ ఆదివాస సంఘం చైర్మన్ శివాజీరావుయోగే పాల్గొన్నారు.

వాహన డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవాలి : ఆర్టీఓ

వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఆర్టీఓ లావణ్య

కట్టంగూర్, జనవరి 6 : జాతీయ రహదారిపై వాహనాలు నడిపే డ్రైవర్లు తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని నల్లగొండ ఆర్టీఓ లావణ్య సూచించారు. సోమవారం కట్టంగూర్‌లో జాతీయ రహదారిపై ఆరోగ్యశాఖ ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని ఆమె సందర్శించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 31 వరకు కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆమె వెంట ఎస్ఐ ఎం. రవీందర్, వైద్య, పోలీసు సిబ్బంది ఉన్నారు.

నాగరాజుకు సావిత్రిబాయి పూలే ఎక్సలెన్స్ అవార్డు

అవార్డు అందుకుంటున్న నాగరాజు

నార్కట్‌పల్లి, జనవరి 6 : నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన దైద నాగరాజుకు హోప్ స్వచ్ఛంద సేవాసంస్థ, సింధూ ఆర్ట్స్ అకాడమీ వారు సావిత్రిబాయి పూలే ఎక్సలెన్స్ అవార్డును అందించారు. మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా నిత్యం పేదలకు ఉచితంగా అన్నదానం చేయడంతో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుండడంతో నాగరాజును అవార్డుకు ఎంపిక చేశారు. సోమవారం హైదరాబాద్‌లో మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలాచారి అవార్డును అందించారు..

సునీల్‌కు పురస్కారం

శాలిగౌరారం : మండలంలోని అడ్లూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునిల్‌మాదిగకు సావిత్రిబాయ్ పూలే జాతీయ పురస్కారం అందించారు. సావిత్రిబాయ్ పూలే ఆశయ సాధనకు ఆయన చేస్తున్న కృషికి గానూ ఆయనకు నిర్వాహకులు అవార్డు అందించారు.

చికెన్ షాపు దగ్ధం

చిట్యాల, జనవరి 6 : మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని చికెన్ షాపు ప్రమాదవశాత్తు దగ్ధమైంది. గ్రామానికి చెందిన ఉడుగు పాండు గ్రామంలో చికెన్‌షాపు, గాలి పంపు నిర్వహిస్తున్నాడు. ఆదివారం అర్ధరాత్రి షాపులోంచి మంటలు చెలరేగడంతో షాపు సమీపంలోని వ్యక్తి పాండుకు ఫోన్ చేసి చెప్పాడు. అక్కడికి చేరుకునే సరికి షాపు కాలిపోయింది.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

మహిళా ప్రాంగణం మేనేజర్ అనితతో మాట్లాడుతున్న కలెక్టర్

నల్లగొండ, జనవరి 6: ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటి కప్పుడే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం, పలు శాఖల అధికారులతో సమావేశమై మాట్లాడారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో మూడు శాతం అనాథలకు రిజర్వ్ చేయడం లేదని అలాంటి వాటి యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మహిళా ప్రాంగణం, మహిళా క్యాంటిన్ ఏర్పాటు, వైద్య ఆరోగ్య శాఖలపై సమీక్ష చేశారు. సమావేశంలో మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ అమిత్, డీఆర్వో అమరేందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్డీఓ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి టీజీ సెట్ కింద 5 నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలకు అర్హత, ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం టీజీ సెట్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆర్సీఓలతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఐదో తరగతిలో ప్రవేశానికి ఫిబ్రవరి ఒకటో తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని, అదే నెల 23న వారికి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్సీఓలు బలరాంనాయక్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మహిళా ప్రాంగణం సందర్శన

రాంనగర్‌లోని మహిళా ప్రాంగణాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి తనిఖీ చేశారు. ప్రాంగణంలో ప్రస్తుతం ఏయే కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. డిమాండ్ ఉన్న కోర్సుల్లో శిక్షణ ఇస్తే మహిళలకు జీవనోపాధి అవకాశాలు వస్తాయని సూచించారు. ఆమె వెంట జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి, నాగిరెడ్డి ఉన్నారు.

తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్ జాయింట్ సెక్రటరీగా కావ్య

మిర్యాలగూడ, జనవరి 6: ప్రవాస తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్ కార్యవర్గ ఎన్నికల్లో పట్టణానికి చెందిన మాశెట్టి కావ్య జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. గత పది సంవత్సరాలుగా న్యూజిలాండ్‌లో నివసిస్తూ వివిధ సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న తనను గుర్తించి అసోసియేషన్‌లో స్థానం కల్పించారని కావ్య తెలిపారు. పట్టణానికిచెందిన డైమండ్ బేకరీ నిర్వాహకుడు మాశెట్టి శ్రీనివాస్ కూతురు కావ్య జాయింట్ సెక్రటరీగా ఎన్నికవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

క్రిష్టియన్ మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్లు

నల్లగొండ, జనవరి 6: తెలంగాణ క్రిష్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందిస్తున్నట్లు మైనార్టీ కార్పొరేషన్ జిల్లా అధికారి విజయేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ, నిరుపేద మహిళలు, విడాకులు తీసుకున్న వారు, ఒంటరి, వితంతువు, అనాథ మహిళలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉండి గ్రామాల్లో అయితే రూ.1.50లక్షలు, పట్టణాల్లో అయితే రూ.2లక్షల ఆదాయం కలిగి 18 నుంచి 55 ఏండ్ల వయసు ఉన్న వారు అర్హులని తెలిపారు. అర్హులై వారు ఈ నెల 20 లోగా tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బేసిక్ ఫౌండేషన్‌పై ఉచిత శిక్షణ

నల్లగొండ, జనవరి 6: రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్, మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రూప్-1 ప్రిలిమ్స్, గ్రూప్-2,3,4 పరీక్షలతో పాటు స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు, బ్యాంకింగ్ పరీక్షలకు మైనార్టీ అభ్యర్థులకు ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ అందించనున్నట్లు మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి విజయేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆఫ్‌లైన్ ద్వారా నాలుగు నెలలు ఇవ్వనున్న ఈ శిక్షణకు డిగ్రీ పూర్తి చేసుకున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తిగల వారు ఈ నెల 20లోగా దరఖాస్తుతో పాటు ఆధార్, కుల, ఆదాయ ధ్రువ పత్రాలతో తమ కార్యాలయంలో అందించాలని కోరారు.

ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి : సీపీఎం

నల్లగొండ, జనవరి 6: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి నుంచి పెద్ద బండ వరకు రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ. సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. సోమవారం పెద్ద గడియారం నుంచి కలెక్టరేట్ వరకు బాధితులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో గాదె నర్సిహ, సుంకరబోయిన లక్ష్మి, మన్నె శంకర్, కొత్త అశోక్, చింతల సైదమ్మ, యాదమ్మ, బొల్ల రమేశ్, రాము, లక్ష్మణ్ ఉన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించాలి :డీఈఓ

రామగిరి, జనవరి 6: ఓపెన్‌స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫీజును ఈ నెల 22లోగా చెల్లించాలని డీఈఓ భిక్షపతి, ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ సత్తమ్మ సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. రూ 25 అపరాధ రుసుముతో ఈ నెల 29 వరకు, రూ 50తో ఫిబ్రవరి 3 వరకు , తత్కాల్‌లో ఫిబ్రవరి 6వ రకు ఫీజు చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు మీ సేవ కేంద్రంలో ఫీజులు చెల్లించాలని కోరారు. నిర్ణీత ఫీజు కంటే అధికంగా వసూలు చేస్తే నిర్వాహకులపై చర్యలుంటాయని హెచ్చరించారు.

సబ్సిడీపై పెసర విత్తనాలు

హాలియా, జనవరి 6 : అనుముల మండలానికి ఎన్ఎఫ్ఎస్ఎం పథకం 2 క్వింటాళ్ల పెసర విత్తనాలు రాగా, కొత్తపల్లి సహకార సంఘంలో రైతులకు అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి సరిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4 కిలోల బ్యాగు సబ్సిడీపై రూ.492కు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ తీసుకొని ఏఈఓలను కలువాలని ఆమె సూచించారు.

సంక్షిప్త సమాచారం

పీఏసీఎస్‌ల పెంపుపై అభిప్రాయ సేకరణ

నల్లగొండ : జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పెంపుపై సోమవారం స్థానిక డీసీసీబీలో సోమవారం చైర్మన్ల నుంచి డీసీఓ పత్యానాయక్ అభిప్రాయ సేకరణ చేపట్టారు. జిల్లాలో మరో 25 కొత్త సంఘాల ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర సహకార శాఖ కమిషనర్‌కు శనివారం ప్రతిపాదనలు పంపారు. దీనిపై అభిప్రాయాల సేకరించగా ప్రస్తుతమున్న సంఘాలనే బలోపేతం చేయాలని కొందరు, కొత్తవి ఏర్పాటు చేయాలని మరికొందరు అభిప్రాయపడ్డారు. డీసీఎంఎస్ చైర్మన్ బోల్ల వెంకట్‌రెడ్డి డైరెక్టర్లు పాల్గొన్నారు.

అభ్యాసన సరళిని పరిశీలించాలి : వీసీ

రామగిరి : విద్యార్థుల అభ్యాసన సరళిని అధ్యాపకులు అనునిత్యం పరిశీలించాలని ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్‌హుస్సేన్ అన్నారు. ఎంజీయూ తెలుగు విభాగం, జాతీయ పరీక్ష కేంద్రం, సెంట్రల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ లాంగ్వేజెస్ మైసూర్ సంయుక్తంగా నిర్వహించిన 'తెలుగులో పరీక్ష, మూల్యాంకనం, ప్రశ్నపత్రం రచనా పద్ధతి' అనే అంశంపై వర్సిటీలో సోమవారం నిర్వహించిన శిక్షణను ఆయన ప్రారంభించి మాట్లాడారు. హెచ్‌సీయూ విశ్రాంత ప్రొఫెసర్ ఉమామహేశ్వర్‌రావు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఓఎస్‌డీ అంజిరెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణప్రియ, అధ్యాపకులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

నిడమనూరు, జనవరి 6 : మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన వివాహిత యువతి అదృశ్యమైనట్లు ఎస్ఐ జె.గోపాల్‌రావు తెలిపారు. గ్రామానికి చెందిన జోగునూరు మానస (22) నాలుగేండ్ల క్రితం జోగునూరు సురేశ్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. ఇటీవల భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో మనస్థాపానికి గురైన మానస సోమవారం తెల్లవారుజామున ఇంట్లోంచి వెళ్లిపోయింది. సురేశ్ భార్య కోసం బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ కనిపించలేదు. ఆమె తల్లి పోతుగంటి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ, జనవరి 6: సివిల్ సప్లయ్ హమాలీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రామ్మూర్తి డిమాండ్ చేశారు. సోమవారం సివిల్ సప్లయ్ గోదాం వద్ద హమాలీలు చేస్తున్న సమ్మెకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో దైద దేవయ్య, రామారావు, బాణాల అంజన్‌రావు, బాలకృష్ణ, కోల వెంకటేశ్వర్లు, పొదిల కృష్ణ పాల్గొన్నారు.

'విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం మహాసభను జయప్రదం చేయాలి'

మిర్యాలగూడ, జనవరి 6: ఈ నెల 8న హైదరాబాద్ విశ్వేశ్వరయ్య భవనంలో నిర్వహించే విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడెపాక కుమారస్వామి, సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్ కోరారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు బ్రహ్మేంద్రరావు, చంద్రుడు, గంజి వెంకటేశ్వర్లు, వైవీ.గిరి, రామచందర్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులు

నిడమనూరు, జనవరి 6 : నిడమనూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి ఐదవ తరగతిలో ప్రవేశానికి, 6 నుంచి 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు అర్హులైన వారు ఈ నెల 30లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి.ఉషారాణి ఒక ప్రకటనలో కోరారు. నిడమనూరు ఆదర్శ పాఠశాలలో 6 నుంచి 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల కోసం అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 28లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల సూచించారు.

ఐకేపీ వీఓఏల కార్యవర్గం ఎన్నిక

మునుగోడు, జనవరి6 : మునుగోడు మండల ఐకేపీ వీఓఏల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిట్ల రఘు, ఉపాధ్యక్షుడిగా శివరాత్రి వెంకన్న, కార్యదర్శిగా కొంపెల్లి సుజాత, సహాయకార్యదర్శిగా బేరి నరిసింహ, కోశాధికారిగా వేమిరెడ్డి ధనమ్మ ఎన్నికయ్యారు. అనంతరం వారిని శాలువాలతో సన్మానించారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే 99 శాతం పూర్తి - సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ, జనవరి 6: మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే 99శాతం పూర్తయిందని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ తెలిపారు. సోమవారం తన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. మరో రెండు రోజుల్లో వందశాతం పూర్తి చేస్తామన్నారు. డివిజన్ పరిధిలోని అధికారులు, సిబ్బంది సహకారం వల్లే సర్వే పారదర్శకంగా, త్వరితగతిన పూర్తి చేసినట్లు తెలిపారు. తాసీల్దార్ హరిబాబు ఉన్నారు.

కాలుష్య పరిశ్రమపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నార్కట్‌పల్లి, జనవరి 6 : మండలంలోని గోపలాయపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఎంపీఎల్ పరిశ్రమ నుంచి వెలువడే కాలుష్యం వల్ల తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పరిశ్రమ యాజమాన్యంపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందించారు. యాట చంద్రశేఖర్, కొంపెల్లి భరత్, శ్రవణ్‌కుమార్, బొల్లి నరేశ్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

చిట్యాల : మండలంలోని వెల్మినేడు గ్రామంలో కాలనీ రోడ్డును ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన ఎం.శ్రీనివాస్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించాడు. మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో సర్వే నంబరు 201లో ఉన్న దేవాదాయ భూమిని కొందరు ఆక్రమిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఏర్పుల గణేశ్, రాకేశ్, మాజీ వార్డు సభ్యుడు ఏర్పుల దామోదర్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

హ్యాండ్‌బాల్ జిల్లా జట్టుకు శిక్షణ

కట్టంగూర్, జనవరి 6 : ఈ నెల 18 నుంచి 20 వరకు కరీంనగర్ జిల్లాలో జరిగే 46వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు మండలంలోని చెర్వు అన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణ శిబిరాన్ని సోమవారం పాఠశాల హెచ్ఎం రమ ప్రారంభించారు. హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య పాల్గొన్నారు.

8న జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపిక

రామగిరి, జనవరి 6: జాతీయ సమైక్యతా శిబిరానికి ఎస్ఎస్ఎస్ వలంటీర్ల ఎంపికను ఈ నెల 8న నిర్వహించనున్నట్లు వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.మద్దిలేటి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 3 నుంచి 9 వరకు ఏపీలోని నర్సాపూర్‌లో శిబిరం ఉంటుందని పేర్కొన్నారు. ఎంజీయూ పరిధిలోని అన్ని కళాశాలల వలంటీర్లు ఉదయం 10గంటలకు హాజరు కావాలని కోరారు.

లా సెమిస్టర్ ఫలితాల విడుదల

రామగిరి, జనవరి 6: ఎంజీయూ పరిధిలోని ఐదేళ్ల లా సెమిస్టర్ ఫలితాలు సోమవారం విడుదల చేసినట్లు సీఓఈ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 10 సెమిస్టర్ రెగ్యులర్, 5, 6, 7, 8, 9 బ్యాక్‌లాగ్ ఫలితాలు, 3 సంవత్సరాల లా కోర్సు 6వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు పేర్కొన్నారు.

ఉచిత కంటివైద్య శిబిరం

చండూరు, జనవరి 6: జిల్లా ఆర్యవైశ్య మహాసభ సహకారంతో సూర్యాపేట లయన్స్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక భవానీ ఫంక్షన్‌హాల్లో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. దీనిని సంఘం జిల్లా అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోటి సుజాతా వెంకటేశ్, వాసవి మాత ఆలయ చైర్మన్ తేలుకుంట్ల జానయ్య, చండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సంగు జానయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు కొత్తపాటి సతీశ్, వైద్యులు పాల్గొన్నారు.

మహిళాశక్తి క్యాంటీన్ ప్రారంభం

మిర్యాలగూడటౌన్,జనవరి6: స్థానిక ఎన్నెస్పీ క్యాంపు వద్ద మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్‌ను సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ అలీ, మెప్మా సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

మిర్యాలగూడ రూరల్ : పట్టణ శివారు నందిపహాడ్‌లో ఏర్పాటుచేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని వెటర్నరీ అస్టింట్‌డైరెక్టర్ శంకర్‌రావు ప్రారంభించారు. డీఎల్‌డీఏ ఈఏ డాక్టర్ రాజశేఖర్ , జేవీఓ జానీ పాషా, వీఏ హాసిమ్, గోపాల మిత్ర సూపర్‌వేజర్ శివారెడ్డి పాల్గొన్నారు.

మాజీ మంత్రి హర